


## ఇకెవైసి గడువు ఏప్రిల్ 30 వరకూ పొడిగింపు

ఏలూరు : ఈ నెల 30వ తేదీకి ముందుగానే రేషన్ లబ్ధిదారుల ఇకెవైసి ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పెండింగ్ ఇకెవైసి ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకూ పొడిగించిందని జిల్లా పౌర సరఫరాల అధికారి వై.ప్రతాపరెడ్డి తెలిపారు. 5 సంవత్సరాల్లోపు పిల్లలు మినహా మిగిలిన లబ్ధిదారుల ఇకెవైసి ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు, రేషన్ పంపిణీ వ్యవస్థ సక్రమంగా అమలు చేయడానికి, అక్రమ వినియోగాన్ని నివారించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇప్పటికే ఎవరివైతే ఇకెవైసి పెండింగులో ఉన్నాయో వారి వివరాలతో కూడిన జాబితాలను విడుదల చేశారని పేర్కొన్నారు. రేషన్ డీలర్ల వద్ద ఈ-పాస్ యంత్రాలలో ఆధార్ అథెంటికేషన్ (వేలిముద్ర) వేసి ఇకెవైసి పూర్తి చేసుకోవచ్చని, విఆర్‌ఓల వద్ద కూడా ఇకెవైసి చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. జిల్లాలో ఇంకా 45,000 యూనిట్లు ఇకెవైసి పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

# ఉగాది.. ఉసూరు..!




**మండుతున్న నిత్యావసరాల ధరలు**
**చిన్నపాటి పిండి వంట చేసుకోలేని దుస్థితిలో జనం**
**కందిపప్పు కిలో రూ.130, పప్పుల ధరలన్నీ ఆకాశంలోనే**
**ఎండుమిర్చి కిలో రూ.200, చింతపండు రూ.140**
**వంటనూనె కిలో రూ.150**

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉగాది, రంజాన పండుగల వేళ జనం ఉసూరోమంటున్న పరిస్థితి నెలకొంది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య ప్రజానీకం పండుగ చేసుకోలేని దుస్థితి ఏర్పడింది. ఆదాయాలు తక్కువగా, ధరలు భారీగా ఉండటంతో జనం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. పండుగ వస్తుందంటే సామాన్య కుటుంబాలు హడలిపోతున్నాయి. చిన్నపాటి పిండివంట చేయాలన్నా ఖర్చును తట్టుకోలేక భయపడిపోతున్నారు. దీంతో పండుగ రోజు ఎటువంటి సందడీ లేకుండాపోయింది. ఉగాది, రంజాన్ పండుగలు ప్రజలకు అత్యంత ముఖ్యమైనవి. తెలుగు క్యాలెండర్ ప్రకారం ఉగాది నుంచి నూతన సంవత్సరం ఆరంభమవుతున్నట్లు లెక్క. ఉగాది రోజు వేప పువ్వు పచ్చడి, బూరులు, గారెలు, పాయసం, పులిహోర, బొబ్బట్లు, పాలన్నం వంటి అనేక వంటకాలు చేసుకోవడం ఆనవాయితీ. ఆ రోజు వండుకున్న వంటకాలను, ఉగాది పచ్చడిని చుట్టుపక్కల ఉన్న స్నేహితులతోపాటు తమ బంధువులకు ఇచ్చి ఉగాది శుభాకాంక్షలు చెప్పుకుంటారు. అలాంటి ఉగాది పండుగ ధరల తాకిడికి కళ తప్పిన పరిస్థితి నెలకొంది. కిలో కందిపప్పు రూ.130 పలుకుతోంది. పచ్చి శనగపప్పు రూ.105, చింతపండు రూ.140, ఎండుమిర్చి రూ.200, పెసరపప్పు రూ.120, వేపుడు శెనగపప్పు రూ.105 ఇలా పప్పుల ధరలన్నీ కిలో రూ.వంద నుంచి రూ.150 వరకూ పలుకుతున్నాయి. వంటనూనె ధర కిలో రూ.150కు చేరింది. నలుగురు కుటుంబసభ్యులు ఉన్నవారు చిన్నపాటి పిండివంట చేయాలన్నా రూ.మూడు వేల నుంచి రూ.ఐదు వేలు ఖర్చవుతోంది. కూరగాయల ధరలూ అదేవిధంగా ఉన్నాయి. దీంతో పండుగ రోజు పిండివంట పేరు చెబితేనే జనం వణికిపోతున్నారు. దీంతో ఉగాది పచ్చడి, పులిహోరతోనే పండుగ ముగించేసే పరిస్థితి ఏర్పడింది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసరాల ధరలు ఏయేటికాయేడు పెరుగుతూనే ఉన్నాయి. వంటగ్యాస్ సిలిండర్ ధర సైతం రూ.830 ఉంది.

**ఆదాయాలు అంతంతే.. ధరలు పైపైకి**

గడిచిన పదేళ్లలో ధరలు పెరిగినట్లుగా ఆదాయాలు మాత్రం పెరగలేదు. పదేళ్ల క్రితం రూ.పది వేలు జీతం తీసుకున్న ప్రయివేటు ఉద్యోగికి రూ.వెయ్యి, రెండు వేలు మాత్రమే పెరిగింది. అప్పట్లో వంటనూనె కిలో రూ.70 ఉండగా ఇప్పుడు వందశాతానికిపైగా పెరిగి రూ.150కు చేరింది. ఏ వస్తువు ధర చూసినా అదే పరిస్థితి నెలకొంది. వంటగ్యాస్, నిత్యావసరాల ధరలు పెరిగిపోవడంతో టిఫిన్, భోజనం ధరలు సైతం భారీగా పెరిగాయి. గతంలో భోజనం రూ.70లోపు ఉంటే ఇప్పుడు రూ.120కుపైగా చేరింది. టిఫిన్ ధరలది అదే పరిస్థితి. ప్రభుత్వ శాఖాల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు సైతం రూ.15 వేలలోపే ఉన్నాయి. స్కూల్ ఫీజులు, వైద్యం ఖర్చులు సైతం గడిచిన పదేళ్లలో 200 శాతానికిపైగా పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు సైతం లీటర్ రూ.వందకుపైగా చేరిపోయాయి. దీంతో సామాన్య ప్రజానీకం ఉగాది, రంజాన్, దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి వంటి ముఖ్యమైన పండుగలు సైతం ఆనందంగా జరుపుకోలేని పరిస్థితి నెలకొంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెగ ఉపన్యాసాలు ఇచ్చే మోడీ ప్రభుత్వం సామాన్యులను పండుగలకు దూరం చేసిన పరిస్థితి ఉంది. ఆదాయాలు తగ్గిపోవడంతో సామాన్యుల్లో కొనుగోలు శక్తి పడిపోతుంది. ధరల పెరుగుదల సామాన్య ప్రజానీకాన్ని తీవ్రంగా కుదిపేస్తోంది. పౌష్టికాహారం సైతం తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో అనేక అనారోగ్య సమస్యలు సైతం జనాన్ని చుట్టుముడుతున్నాయి. దీన్నిబట్టి మోడీ ప్రభుత్వం పాలన ఏవిధంగా సాగిస్తుందో వేరే చెప్పనక్కర్లేదు.





ధర్నాలో నినదిస్తున్న నేతలు

## కొల్లేరు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**సిపిఎం ఆధ్వర్యాన కలెక్టర్ వద్ద ధర్నా**

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలని, కొల్లేరు ప్రజలకు ఉపాధి కల్పించాలని, సొసైటీలు, జిరాయితీ భూములను పునరుద్ధరించాలని, మిగులు భూములు కొల్లేరు పేదలకు పంచాలని, కొల్లేరు గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని, కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కొల్లేరు ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కొల్లేరు ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, జిఒ 120ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొల్లేరును 5వ కాంటూరు నుండి 3వ కాంటూరుకు కుదించాలని, కొల్లేరు ప్రజల వలసలను అరికట్టి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సొసైటీలు, జిరాయితీ భూములను పునరుద్ధరించాలని, మిగులు భూములు కొల్లేరు పేదలకు పంచాలన్నారు. జస్టిస్ మిత్రా కమిటీ, శ్రీరామకృష్ణయ్య కమిటీ, అసెంబ్లీ కమిటీల సిఫార్సులు అమలు చేయాలన్నారు. కొల్లేరులో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు పంచాలన్నారు. కొల్లేరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని, కొల్లేరులోకి వచ్చే మురుగు డ్రెయిన్లు బాగు చేయాలని, ఆధునికీకరించాలని, పూడికతీయాలని, తుమ్మ, కిక్కిస, గుర్రపుడెక్క తొలగించాలని అన్నారు. కొల్లేరులో పెనుమాకలంక తదితర గ్రామాల్లో కరకట్టలు కట్టాలని, వరద నీరు గ్రామాలపైకి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఎం తన శక్తి మేరకు కృషి చేస్తుందన్నారు. కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పర్యావరణం పేరుతో కొల్లేరు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. కొల్లేరు ఆపరేషన్ సందర్భంగా కొల్లేరు ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీ అమలు చేయలేదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరుపై అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని, ప్రధాని మోడీ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు గ్రీన్ ట్రిబ్యునల్ కేసులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇంప్లీడ్ పిటీషన్ వేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కొల్లేరు చుట్టుపక్కల ఫ్యాక్టరీల నుండి వస్తున్న మురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రతిపాదిత రెగ్యులేటర్లు నిర్మించాలని, 3వ కాంటూరు పరిధిలో సరస్సును అభివృద్ధి చేయాలని కోరారు. కొల్లేరు గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, 10వ తరగతి వరకు విద్య అందే విధంగా చర్యలు తీసుకోవాలని, వైద్య సేవలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా కొల్లేరులోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏలూరు జెడ్‌పిటిసి మండల సరస్వతి కొండలరావు మాట్లాడుతూ కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆందోళనకు మద్దతు ప్రకటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందించారు. దీనిపై కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ కొల్లేరు ప్రజల భద్రతకు ప్రాధాన్యమిచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలో ప్రభుత్వ అథారిటీ కమిటీ ఏర్పాటు చేస్తుందని, ఈ కమిటీ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తుందని, దానికనుగుణంగా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, జిల్లా నాయకులు కె.లెనిన్, కొల్లేరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి అందిస్తున్న నేతలు

# ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు తోడ్పాటునివ్వాలి

**జిడిపి వృద్ధి చేసేలా కార్యాచరణ**
**కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో ఆయా మండలాల్లో పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు, పాడి ఉత్పత్తుల ఆధారంగా ఆహార శుద్ధి పరిశ్రమలు, (ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుకు పరిశ్రమలు, వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యశాఖలు సమన్వయం చేసుకుని తగిన నివేదికను రూపొందించాలన్నారు. ఆయా రంగాల్లో ఉత్పత్తులు సమీకరించి మార్కెట్‌లో సులువుగా విక్రయించేలా ఆధారిత ఉత్పత్తులను గుర్తించాలని సూచించారు. వాటి ఆధారంగా జిల్లాలోని ప్రతి మండలంలో నాలుగు యూనిట్లు వచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ నాలుగు శాఖల అధికారులు ఈ విషయంపై సమన్వయంతో సమీక్షించుకుని ఏ విలువ ఆధారిత ఉత్పత్తులను ఆయా మండలాల్లో ఎంపిక చేసి నివేదిక సమర్పించాలన్నారు. రానున్న మూడు నెలల్లో కనీసం 20 యూనిట్లు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత యూనిట్ల ఏర్పాటు, శిక్షణ, ఆయా పరిశ్రమలకు అవసరమైన యంత్రాల కొనుగోలు తదితర వివరాలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఉత్పత్తి చేసే ఉత్పత్తులు మార్కెట్‌లో నిలదొక్కుకునేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. స్థానిక మార్కెట్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో మార్కెటింగ్ అంచనా వేయాలన్నారు. ఆయిల్‌పామ్, కొబ్బరి, కోకో, మామిడి పంటల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వల్ల రైతులకు, ఉత్పత్తిదారులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వల్ల విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా ఇతర ప్రాంతాలకు ఆయా పంట ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందని, అందుకు తగిన మార్కెటింగ్‌ను మెరుగుపర్చేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు గురించి ఆయా శాఖలను సంబంధిత సాంకేతిక సిబ్బంది సమన్వయం చేసుకునేందుకు ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ రిసోర్స్ పర్సన్ పి.హిమవాణిని సమన్వయకర్తగా కలెక్టర్ నియమించారు. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించేందుకు డ్వాక్రా మహిళలు ఆహార శుద్ధి పరిశ్రమలు స్థాపించేలా ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఫుడ్ టెక్నాలజీ మేనేజర్ చింతాడ సాయిశ్రీనివాస్, గోదావరి జిల్లాల జోనల్ మేనేజర్ కెజె.మారుతి, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎస్.రామ్మోహన్, పశుసంవర్ధక శాఖ జెడి గోవిందరాజులు, జిల్లా పరిశ్రమల కేంద్రం ఇన్‌ఛార్జి జిఎం వెంకట్రావు, రిసోర్స్‌పర్సన్ పి.హిమవాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

**ఇవిఎం గొడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**

జిల్లాకు సంబంధించి ఇవిఎంలను భద్రపరచిన గొడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్‌లోని ఇవిఎంల గొడౌన్‌ను శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇవిఎం యంత్రాలు బియులు, సియులు, వివిప్యాట్‌లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను వారు క్షుణంగా పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఎ.రతన్‌కాంత్ (బిఎస్‌పి), నెరుసు నెలరాజు (బిజెపి), పిబి.శర్మ (ఐఎన్‌సి), వి.స్టాన్లీబాబు (వైసిపి), కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఏలూరు

శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలను సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉగాది వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి ఏలూరు గిరిజన భవన్ లో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాదస్వరం, పంచాంగ శ్రవణం, వేదాశీర్వచనం, వేదపండితుల సత్కారం, ఉగాది పచ్చడి, ప్రసాదాల ఏర్పాట్లను దేవాదాయశాఖ నిర్వహించాలన్నారు. తెలుగువారి సంప్రదాయం ఉట్టిపడేలా మామిడి తోరణాలు, అరటిచెట్లు, పుష్పమాలలతో వేదిక అలంకరణ బాధ్యతను ఉద్యాన శాఖ, కవి సమ్మేళనం జిల్లా విద్యాశాఖ చేపట్టాలన్నారు. అతిథులకు ఆహ్వానం, వేదికపై బ్యాక్ డ్రాప్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ రైతులు, కళాకారులకు సత్కారం, పిఎ సిస్టమ్ తదితర ఏర్పాట్లను టూరిజం, సాంస్కృతిక శాఖ చేపట్టాలన్నారు. వేడుకలు నిర్వహించే గిరిజన భవన్ ప్రాంగణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రంగవల్లులు ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలు నిర్వహించే గిరిజన భవన్ వద్ద శానిటేషన్ కార్యక్రమాలను నగరపాలక సంస్థ పర్యవేక్షించాలన్నారు

## 2,60,195 మందికి పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు

**కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

ప్రజాశక్తి - ఏలూరు

ఏప్రిల్ నెల పింఛను చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఒకటో తేదీ ఉదయం ఏడు గంటలకు ప్రారంభించనున్నట్లు, ఆరోజు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి రెండో తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ నెలలో 2,60,195 మంది పింఛన్‌దారులకు రూ.113.14 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఒకటో తేదీన వంద శాతం పింఛన్లు పంపిణీ చేయాలని, దానికి అనుగునంగా అధికా రులందరూ పని చేయాలని తెలిపారు. పింఛన్ పంపిణీ సిబ్బంది 5292 మంది తప్పకుండా ఉదయం ఏడు గంటలకు పంపిణీ ప్రారంభించాలని ఎక్కడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా చూడాలని కోరారు. పింఛన్ పంపిణీ సమయంలో ఎటువంటి అవినీతి జరిగినా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. పింఛన్ దారులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. విజయరాజు, జిల్లా పరిషత్ సిఇఒ, కె.భీమేశ్వర రావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.నీలాద్రి పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**తక్షణమే బోర్లు మంజూరు చేయాలి**
**అధికారులకు జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ ఆదేశాలు**

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారంపై తక్షణమే బోర్లు మంజూరు చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాల పరిస్థితిని సమీక్షించేందుకు జిల్లా పరిషత్ ఛైర్మన్ గంటా పద్మశ్రీ, ఎస్ఇ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో శనివారం జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను గుర్తించి, అవి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తాగునీటి కొరత నివారణకు కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు పునరావస కాలనీలు, జిల్లాలోని వర్షాభావ ప్రాంతాలు వేసవికాలంలో తీవ్ర నీటి కొరతకు గురవుతున్న ప్రాంతాలుగా గుర్తించినట్లు తెలిపారు. వీటికి తక్షణం కొత్త బోర్లు తవ్వించాల్సిన అవసరం ఉందని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం వారు నివేదించారు. ఇదే సమయంలో చెట్టున్నపాడు, ఆగడాలలంక, మల్లవరం గ్రామాలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన చర్యల గురించి సమీక్షించారు. గత వారం రోజులుగా ఈ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తగా పద్మశ్రీ ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. అయితే దీర్ఘకాలిక పరిష్కారంగా ఈ గ్రామాలకు ప్రత్యేక తాగునీటి ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పునరావస కాలనీలో తాగునీటి సమస్య తక్షణ పరిష్కారం కోసం కొత్త బోర్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తగిన నిధులు కేటాయించి అత్యవసర ప్రాతిపదికన పనులు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యానికి తగిన తాగునీటి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. తాగునీటి సరఫరా ప్రత్యేకంగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు శాశ్వత పరిష్కారాలు అందించేందుకు జిల్లా పరిషత్ అంకితభావంతో పని చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు పాల్గొన్నారు.



అధికారితో మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

## జంగారెడ్డిగూడెంలో విషాదం

**ఎర్రకాలువ జలాశయంలో దిగి ఇద్దరు మృతి**

ప్రజాశక్తి - టి.నరసాపురం

జంగారెడ్డిగూడెం ఎర్రకాలువ జలాశయంలో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృతి చెందిన విషాద సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలంలోని కొంగువారిగూడెం ఎర్ర కాలువ జలాశయాన్ని చూసేందుకు వరుసకు బావాబావమరుదులు అయిన జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఆర్.వంశీకృష్ణ(23), కె.బాలసుబ్రహ్మణ్యం (30) శనివారం మధ్యాహ్నం వెళ్లారు. జలాశయం వద్ద కొద్దిసేపు సరదాగా గడిపిన తర్వాత నీటిలో దిగి స్నానం చేసేందుకు కుడికాలవ వద్దకు వెళ్లారు. స్నానానికి దిగిన ప్రాంతంలో లోతు ఎక్కువగా ఉండటంతో ఇద్దరు మునిగిపోతుండగా గమనించిన స్థానికులు వారిని బయటికు తీసేందుకు ప్రయత్నించారు. కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు. వారిద్దరూ నీటిలో మునిగి మృతి చెందారు. సమాచారం అందుకున్న లక్కవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శవపంచనామ నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

# ఆశ.. నిరాశ..!

ఆశ.. నిరాశల నడుమ జిల్లాలోని నేతలు, జనం కొట్టుమిట్టాడుతున్నారు. ఎఎంసి ఛైర్మన్ల జాబితా ప్రకటించడంతో కొందరు నేతల్లో సంతోషం నింపగా మరికొందరిలో నిరుత్సాహం చోటుచేసుకుంది. సిఎం పర్యటనలో నిర్వాసితులతో ముఖాముఖి నిర్వహించినా ఎప్పటిలోపు పునరావాసం చూపిస్తారనేది తప్ప ఇతర అంశాలేవీ చర్చకు రాకపోవడంతో వారంతా పెదవివిరుస్తున్నారు. ఇక ఎంపిపి, వైస్ ఎంపిపి ఎన్నికలు రణరంగాన్ని తలపించగా నేతల తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే రీతిలో ఉందనే వ్యాఖ్యానాలు వినిపించాయి.

రెండు జిల్లాల్లో ఐదు మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో రెండు జనసేనకు దక్కగా మిగిలిన మూడు టిడిపి నేతలకు కట్టబెట్టారు. జనసేనకు దక్కిన రెండు ఎఎంసి పదవులు జనసేన ఎంఎల్‌ఎలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనివే కావడం విశేషం. ఈ ఐదు నియోజకవర్గాల్లోనే ఆశావహులైన కూటమి నేతలు తమకు పదవులు దక్కేదెప్పుడో అంటూ నిట్టూర్పు విడుస్తుండగా, రెండు జిల్లాల్లోని మిగిలిన నియోజకవర్గాల్లో ఎఎంసి పదవుల ఆశావహులు తమకు పదవులెప్పుడు ప్రకటిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు.

సిఎం చంద్రబాబు మరోసారి పోలవరంలో పర్యటించారు. పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి అధికారులకు, కాంట్రాక్టర్లకు దిశానిర్దేశం చేశారు. అలాగే ఈసారి నిర్వాసితులతో ముఖాముఖి నిర్వహించారు. నిర్వాసితులు కూడా తమ గోడును చెప్పుకునే ప్రయత్నం చేశారు. అయితే యువతకు సంబంధించి పరిహారం, ప్యాకేజీ అమలుకు అల్లూరి సీతారామరాజు జిల్లాకు, ఏలూరు జిల్లాకు మధ్య వ్యత్యాసంపై ప్రస్తావించి కటాఫ్ తేదీ మార్చాలని కోరారు. అయితే దానిపై స్పష్టత ఇచ్చిన పరిస్థితి లేదు. అయితే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పనులు పూర్తి చేసి ప్రాజెక్టు నీళ్లు నింపుతామని ప్రకటించడంతోపాటు 2026 డిసెంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తామని ప్రకటించారు. అయితే నిర్వాసితుల ప్రధాన డిమాండ్ మండలం యూనిట్‌గా పరిహారం చెల్లించాలని, కాంటూరు లెక్కలు శాస్త్రీయంగా లేనందున మరోసారి సర్వే నిర్వహించాలనే డిమాండ్లపై సిఎం నుంచి ఎటువంటి స్పందనా లేకుండా పోయింది. నత్తనడకన సాగుతున్న పరిహారం, ప్యాకేజీ సొమ్ము జమ, పునరావాస కాలనీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చేపట్టే చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ఇప్పటికీ ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీరుపై నిర్వాసితుల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2026 డిసెంబర్ నాటికి మరికొంతమందికి పరిహారం, ప్యాకేజీ ఇచ్చి బలవంతంగా పునరావాస కాలనీలకు తరలిస్తారా అనే ఆందోళన వారిలో నెలకొంది. దీనిపై ప్రభుత్వం నుంచి స్పష్టత ఇవ్వడంతోపాటు ప్రతి నిర్వాసితునికీ న్యాయం జరిగేలా పరిహారం, ప్యాకేజీ ఇస్తేనే వారి త్యాగానికి పాలకులు సముచిత రీతిలో గుర్తింపు ఇచ్చినట్లవుతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.




పశ్చిమగోదావరి జిల్లాలో రెండు ఎంపిపి స్థానాలకు, ఏలూరు జిల్లాలో రెండు వైస్ ఎంపిపి స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ తేదీలు ప్రకటించింది. దాని ప్రకారం ఎన్నికల అధికారులు ప్రక్రియకు అత్తిలి, యలమంచిలి మండల పరిషత్ కార్యాలయాల్లో శ్రీకారం చుట్టారు. రెండుచోట్ల వైసిపి ఎంపిటిసిలే మెజార్టీ ఉండటంతో ఎలాగైనా ఆ పదవులు దక్కించుకోవాలని అధికార టిడిపి ముందస్తుగా చేసిన ప్రయత్నాలన్నీ బెడిసి కొట్టాయి. దీంతో ఎన్నికల వాయిదాకు పన్నాగాలు పన్నిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అత్తిలిలో వైసిపి ఎంపిటిసిలు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లేందుకు అవకాశం లేని పరిస్థితులున్నా పోలీసులు పట్టించుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక యలమంచిలిలోనైతే ఎన్నికల అధికారి తీరే వివాదాస్పదంగా మారింది. కోరం ఉన్నా ఎన్నికల అధికారి గుండెనొప్పి అంటూ విధులకు దూరం కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఏదేమైనా నాడు వైసిపి నేతలు వ్యవహరించిన అప్రజాస్వామిక తీరునే ఎంపిపి ఎన్నికల్లో టిడిపి నేతలు వ్యవహరించారనే అపవాదు మాత్రం మూటగట్టుకున్నారనడంలో ఎటువంటి సందేహం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

-వియస్ఎస్‌వి.ప్రసాద్

## సేవల్లో లోపాలపై శాశ్వత లోక్‌అదాలత్‌ను ఆశ్రయించండి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.సునీల్‌కుమార్**

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రజాప్రయోజన సేవల్లో లోపాలుంటే పర్మినెంట్ లోక్ అదాలత్‌ను ఆశ్రయించవచ్చని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్‌ఎసి) ఎం.సునీల్‌కుమార్ తెలిపారు. ఆయన అధ్యక్షతన ఏలూరు పరిధిలోని పారా లీగల్ వాలంటీర్లకు, ప్రజా ప్రయోజన సేవల కార్యాలయ (పర్మినెంట్ లోక్ అదాలత్) సిబ్బందికి శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజన సేవల కార్యాలయం పని విధానం, కేసులను ఏవిధంగా దాఖలు చేసుకోవాలనే అంశాలపైన అవగాహన కల్పించినట్లు చెప్పారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రజాప్రయోజన సేవలైన నీరు, రవాణ, పోస్టల్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, విద్య, వైద్య, రియల్ ఎస్టేట్, విద్యుత్తు తదితర విభాగాల్లో లోపలుంటే ఈ పర్మినెంట్ లోక్ అదాలత్‌ను ఆశ్రయించవచ్చని ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. ఈ కార్యాలయంలో దాఖలు చేసుకోవడానికి ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని, పూర్తి ఉచితంగా ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రజా ప్రయోజన సేవలో ఛైర్‌పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి మాట్లాడుతూ 2023 నుంచి ఈ కార్యాలయం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగా ఏలూరులో పని చేస్తుందని, నేటి వరకు ఈ కార్యాలయంలో 232 అర్జీలు దాఖలు చేయగా వీటిలో 20 కేసుల్లో తీర్పులు వెలువరించి రు.2,36,22,800లను కక్షి దారులకు పరిహారంగా ఇచ్చినట్లు తెలిపారు. సేవల్లో లోపాలుంటే పర్మినెంట్ లోక్ అదాలత్‌ను ఆశ్రయించి పరిహారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), ఇన్‌ఛార్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కెకెవి.బులికృష్ణ పాల్గొన్నారు.

## సూరత్తు తేజకు మరో పురస్కారం



ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు శ్రీ సోమ కన్‌స్ట్రక్షన్ అండ్ కన్సల్టింగ్ ఎమ్‌డి డాక్టర్ సూరత్తు తేజకు మరో పురస్కారం లభించింది. నమ్మకానికి మారుపేరుగా నిలిచి ఏలూరు పట్టంలో పలువురు అవార్డులు స్వీకరిస్తున్నారని సూరత్తు తేజను పలువురు అభినందించారు. 2024-25 సంవత్సరానికి ది బెస్ట్ అవుట్ స్టాండింగ్ కాంక్రీట్ ఇంజినీర్ అవార్డు ఇండియన్ కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్ (ఐసిఐ) అల్ట్రాటెక్ సంస్థ ద్వారా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. శ్రీ సోమ కన్‌స్ట్రక్షన్ అండ్ కన్సల్టింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ముసునూరు

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు ఈ నెల 31 నుంచి వచ్చే నెల ఆరో తేదీ వరకు పొడిగించినట్లు గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ కె.ప్రమీల తెలిపారు. మండల కేంద్రమైన ముసునూరు గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం, డిగ్రీ కాలేజీలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆయా కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## తాగునీటి బోరు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరు గ్రామంలో హిందూ శ్మశాన వాటికలో ఎంపిటిసి సభ్యులు కృష్ణకుమారి రూ.రెండు లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న తాగునీటి బోరు పనులను సర్పంచి కొండేటి విజయలక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో శ్మశాన వాటికలో సౌకర్యాలు కొరత ఉందన్నారు. అంత్యక్రియలు చేసే సమయంలో నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఎంపిటిసి నిధులతో బోరు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి తోట శ్రీనివాసరావు, టిడిపి నాయకులు తులిమెల్లి రంగారావు, దేవినేని శ్రీధర్ బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకట సత్యప్రసాద్, గ్రామ పెద్దలు కంచర్ల ఏడుకొండలు, చెన్ను సత్యనారాయణ, పిన్నిబోయిన సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## పరింపూడి పంచాయతీలో అసీల వేలం పాట

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

పరింపూడి పంచాయతీ పరిధిలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన వారపు సంత, రోజువారీ అసీల పన్నుల వేలం పాట శనివారం ముగిసింది. గ్రామ కార్యదర్శి కె.సురేష్ నిర్వహణలో జరిగిన ఈ వేలం పాటలో సభ్యులు రూ. 2.50 లక్షల ధరావత్తు చెల్లించి పాల్గొన్నారు. ఈ వేలంలో రోజువారీ మార్కెట్ వసూళ్లకు అత్యధికంగా రూ.5.90 లక్షలు పలకగా, వారపు సంత మార్కెట్ వసూళ్లకు రూ.2.60 లక్షలతో గుత్తేదారులు వేలం పాటను కైవసం చేసుకున్నారు. వేలంలో విజయం సాధించిన గుత్తేదారులు నగదును చెల్లించిన వెంటనే, నూతన పత్తాదారులకు వసూళ్లకు సంబంధించిన ఉత్తర్వుల పత్రాన్ని అందిస్తామని గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు.

## పోక్సో చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

కొయ్యలగూడెం అపోలో స్కూల్‌లో పోక్సో చట్టంపై శనివారం అవగాహనా సదస్సు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.కిషోర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లల సంరక్షణ కోసం పోక్సో చట్టాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అచ్యుత శ్రీనివాసరావు, స్కూల్ డైరెక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్, కొయ్యలగూడెం ఎస్ఐ వి.చంద్రశేఖర్, టీచర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

**నూజివీడు టౌన్ :** మండల పరిధిలోని యనమదల జెడ్‌పి హై స్కూల్‌లో లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి పెద ఖాసీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐ.సత్యప్రకాష్, అడ్వకేట్ గోపీనాథ్, స్కూల్ హెచ్ఎం నాగరాజు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవీన్‌కు ఫొటోగ్రాఫర్స్ యూనియన్ సత్కారం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువ దర్శకుడు నవీన్ లోట్ల ఇటీవల కాలంలో ఢిల్లీలో జరిగిన లఘు చిత్ర జాతీయ పురస్కారాల ప్రదానోత్సవాల్లో జాతీయ లఘు చిత్రానికి సంబంధించి అవార్డు తీసుకొని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శనివారం జీలుగుమిల్లి యూనియన్ కార్యాలయంలో స్థానిక ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఫొటో గ్రాఫర్స్ కార్యవర్గ సభ్యులు పాండు రంగారావు, ప్రదీప్, సూరిబాబు, ఫొటో గ్రాఫర్స్ మండల యూనియన్ అధ్యక్షులు జి.రవి, శ్రీను, బాలు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం పంచాయతీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పారిశుధ్య కార్మికుడు సరిపల్లి ఆనంద్ కుటుంబానికి సర్పంచి పొడుం పుష్ప, పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు శనివారం రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి - చింతలపూడి

భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. చింతలపూడి కారుమూడి సత్యనారాయణ రెడ్డి భవన్‌లో అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభ మే 15, 16, 17, 18 తేదీల్లో తిరుపతిలో జరుగుతున్న సందర్భంగా అందుకు సంబంధించిన లోగోను ఆయన శనివారం ఆవిష్కరించారు.

## ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ముస్లిం, మైనార్టీలకు టిడిపి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి తెలిపారు. పట్టణంలో మేఘాలాదేవి నివాసం వద్ద 25 మంది ముస్లిం మహిళలకు రంజాన్ కానుకగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు రియాన, ముస్లిం పెద్దలు పఠాన్ రియాజ్ ఖాన్, మొహిద్దిన్ , జహంగీర్ భాషా, రంజని, మహిళలు పాల్గొన్నారు.

### నేరాలు - ఘోరాలు

## 21 మందికి బైండోవర్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో (21) పాత నిందితులను నూజివీడు తహశీల్దార్ వారి ఎదుట హాజరు పరచి వారిని బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ మస్తానయ్య తెలిపారు. ఈ బైండోవర్‌కు ఒక సంవత్సరం కాల పరిమితి ఉంటుందని, ఈ కాలంలో వీరు మళ్లీ ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే వారి వద్ద నుంచి రూ.లక్ష జరిమానాతో పాటు ప్రభుత్వ పథకాలను రద్దు చేయనున్నట్లు తెలిపారు. నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై, నాటుసారా తయారుచేసిన, అమ్మిన, కలిగి ఉన్న నేరమని, నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సరఫరా చేసే వ్యాపారులపై, నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని, ఎక్సైజ్ సిఐ 9440902462 సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## సైబర్ నేరగాళ్ల మోసం

### రూ.6.16 లక్షలు పోగొట్టుకున్న వ్యక్తి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు చెలరేగిపోతున్నారు. డెయిరీ ఫామ్‌కు లోను ఇస్తామని ఫోన్ చేసి బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.6.16 లక్షలు కాజేశారు. ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... టి.నరసాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామానికి చెందిన రాధాకృష్ణకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి డెయిరీ ఫామ్ కంపెనీ నుంచి మీకు రూ.16 లక్షలు లోన్ వస్తుందని నమ్మబలికారు. ముందుగా రూ.2.16 లక్షలు కట్టాలని చెప్పగా ఆ మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా చెల్లించారు. అనంతరం మీ అకౌంట్‌లో రూ.నాలుగు లక్షలు ఉంచండని చెప్పారు. ఇది నమ్మిన బాధితుడు అకౌంట్‌లో నగదు ఉంచారు. అనంతరం ఫోన్లు చేస్తుండగా నెంబర్లు పనిచేయకపోవడంతో బాధితుడు బ్యాంక్‌కి వెళ్లి చెక్ చేసుకోగా నగదు మొత్తం మాయమైనట్లు గుర్తించారు. దీంతో లబోదిబోమంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేవారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జిల్లా స్థాయిలో త్రివిధ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని త్రివిధ స్కూల్ 4,5 తరగతుల విద్యార్థులు జనవరి నెలలో నిర్వహించిన ఇండియన్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి మెడల్స్ పొందారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. మౌర్య, రేహాన్, కృష్ణసాయి, ఈశ్వర్, మహేష్, రోహిత్, విహాన్, విష్ణేష్, తనుష్, మహీధర్, హేమ, సుప్రియ, హిమ బిందు, యశశ్రీ, ఖండిత, అఖిల్‌లను ఆయన అభినందించారు.

## ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి - చింతలపూడి

కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు సేవలందించాలని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడి ఏరియా ఆసుపత్రికి విచ్చేసిన రోషన్ కుమార్ కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. అనంతరం టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలోని రోగులందరికీ పండ్లు, రొట్టె పంచిపెట్టారు. అనంతరం నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించాలన్నారు. స్టైఫ్ ప్రోగ్రాం సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండ్రు దేవా, సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరావు, ఆర్ఎంఒ డాక్టర్ దీప్తి, డాక్టర్ రసూల్, డాక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

**జీలుగుమిల్లి :** ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి తగ్గడమే కాకుండా అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజి బుజ్జిబాబు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం విధానాలపై శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుకు పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి వస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం పండించే ఉత్తమ రైతులను సన్మానించారు. ఎంపిడిఒ నిఖిల్ మధు శరణ్, ఎంఆఒ ఎస్.బుచ్చయ్య, వ్యవసాయశాఖాధికారి కె.గంగాధర్, ఉద్యానవన శాఖాధికారి నవీన మణిమాల, వెలుగు ఎపిఎం రూప్సీ, ఎంటిఎల్ దినేష్,హన్సేన్, ధర్మరాజు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి - ఏలూరు

సీతారామలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బారావు సహకారంతో ఉగాది పురస్కరించుకుని పవర్‌పేటలోని ఐద్వా భవనం(ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం)లో వాసవి సుబ్బారావు సీతారామలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్, బాల వికాస్ భారతి ఆధ్వర్యంలో వృద్ధ మహిళలకు శనివారం నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా వృద్ధులు-కుటుంబం-సమాజం-బాధ్యత అంశంపై సభా కార్యక్రమం నిర్వహించారు. బాలవికాస్ భారతి ప్రెసిడెంట్ న్యాయవాది కట్టా సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. విశిష్ట అతిథిగా ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ వాసవి సుబ్బారావు, ముఖ్యఅతిథిగా మానవ మానవత ప్రెసిడెంట్ పోడూరి కనకదుర్గ హాజరయ్యారు. మానవత కార్యదర్శి వల్లూరిపల్లి సాయి సుధా, హేలాపురి బాలోత్సవ కమిటీ సభ్యులు విజిఎంవిఆర్.కృష్ణారావు, రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్-హెచ్ఎం శొంఠ్యాల కస్తూరిరావు, మాతృదేవోభవ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి కూచిపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు నందమూరి తారకరామారావు అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో, ఆగిరపల్లి మండలం పాతవరంపాడు టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నందమూరి తారకరామారావు చిత్ర పటానికి మంత్రి పార్థసారథి పూలమాల నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు.



చింతలపూడిలో..

**ఏలూరు సిటీ :** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినాదంతో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. ఏలూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. గన్ని వీరాంజనేయులు, ఎంఎల్ఎ బడేటి చంటి టిడిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, మేయర్ నూర్జహాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చింతలపూడి :** కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు బడుగు, బలహీన, వెనకబడిన తరగతుల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా విశేష కృషి చేశారని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. పట్టణంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి ఎంఎల్ఎ రోషన్‌కుమార్ హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీకి అత్యుత్తమ సేవలందించినవారిని సన్మానించారు. అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.



మండవల్లి : ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు పనులకు శంకుస్థాపన చేస్తున్న దుర్గాప్రసాద్

**కొయ్యలగూడెం :** మండలంలోని పొంగుటూరులో ఎన్‌టిఆర్ కూడలి వద్ద వేడుకలు నిర్వహించారు. పార్టీ స్థాపించిన ఎన్‌టి.రామారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రకట రమేష్, జనసేన అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు మద్దుకూరి కృష్ణారావు, కొడవటి రామకృష్ణ, చాపల గణేష్, సంకట రమేష్ కుమార్, పసుపులేటి వెంకటరమణ, కార్యం సత్యనారాయణ, సత్తిరాజు, సంకట శ్రీనివాస్, బల్లి వెంకన్న పాల్గొన్నారు. కన్నాపురం, కొయ్యలగూడెం గ్రామాల్లో జరిగిన వేడుకల్లో టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

**బుట్టాయగూడెం :** మండలం లోని కండ్రికగూడెం, బుట్టాయ గూడెం, రెడ్డి గణపవరం, దొరమామిడి, కోయరాజమండ్రి, మంగయ్య పాలెం, అంతర్వేదిగూడెం, పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. కండ్రికగూడెం, బుట్టాయగూడెం గ్రామాల్లో టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ట్రైకర్ ఛైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

**చాట్రాయి :** మండలంలోని చనుబండ, సూరంపాలెం గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రమైన చాట్రాయిలో జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవా రెడ్డి ఆధ్వర్యంలో, జనార్ధన వరం గ్రామంలో తెలుగు మహిళ మండలా ధ్యక్షురాలు మాదాసు చంద్రకళ ఆధ్వర్యంలో ఎన్‌టి.రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**జీలుగుమిల్లి :** పాలచర్ల, రాజవరం గ్రామాల్లో ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు హాజరై ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దర్భగూడెంలో తెలుగు యువత కార్యదర్శి సాంబ ఆధ్వర్యంలో జాతీయ రహదారి వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీలుగుమిల్లిలో మండలాధ్యక్షులు సుంకవల్లి సాయి, పి.అంకంపాలెంలో ఎంపిటిసి నాలి శ్రీను ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

**ముసునూరు :** మండలంలోని 16 గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు దేవినేని డలరామ్, గద్దె రఘుబాబు, మెదరమెట్ల సురేంద్ర, లక్క పాము కాంతారావు, వేంపాటి శ్రీనివాసరావు, రాపర్ల బాలకృష్ణ, గద్దల మోహన్‌రావు, సూర్యదేవర శ్రీనివాసరావు, గరికముక్కు నాని, తుమ్మల నాగేశ్వరరావు, పాకనాటి సీతారామాంజనేయులు, కొండేటి బాబి, పులిబళ్ల లక్ష్మీ సత్యనారాయణ, కాటేపల్లి పెద్దబాబు, చిలుకూరి వెంకటేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**ద్వారకాతిరుమల :** మండలంలోని మారంపల్లిలో నిర్వహించిన వేడుకలకు గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టును ప్రారంభించారు.

**టి.నరసాపురం :** మండల కేంద్రమైన టి.నరసాపురం అంబేద్కర్ సెంటర్‌లో టిడిపి మండల కార్యదర్శి నాయుడు రామకృష్ణారావు గౌడ్ ఆధ్వర్యంలో, తిరుమలదేవిపేటలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి ట్రైకార్ ఛైర్మన్, టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ హాజరై టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామమూర్తి, తోట లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి రామ్మోహన్, ఘంటా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**వేలేరుపాడు :** టిడిపి మండలాధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మద్దిగట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన టిడిపి స్థూపాన్ని ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురిమెళ్ల సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు, పసుపులేటి లక్ష్మయ్య, సోడియం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**కలిదిండి :** టిడిపి మండలా ధ్యక్షులు పోకల జోగిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎఎంసి మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు అంద్రాజు శ్రీనివాసరావు, లంకా రత్నారావు, నీటి సంఘం అధ్యక్షులు ఇమ్మానేని చంద్రశేఖర్, నున్న కృష్ణబాబు పాల్గొన్నారు. మట్టగుంటలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.


**మండవల్లి :** పేద బడుగు బలహీనులు బలపరిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కూటమి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్ అన్నారు. భైరవ పట్టణంలో జెండాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీనుల నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అనంతరం మండ వల్లి ప్రధాన సెంటర్ ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరముల నరసింహారావు, సజ్జ బాబి, బొల్లంపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

**పోలవరం :** పోలవరం, ఎల్ఎన్‌డి.పేట, ప్రగడపల్లి, పట్టిసీమ, కొత్తపట్టిసీమ, గూటాల పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు బొడ్డు కృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు పెద్దేహపు సత్యనారాయణ, మాజీ మండలాధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

**దెందులూరు :** ఏలూరు రూరల్ మండలం మల్కాపురం, దెందులూరు, కొవ్వలి సహా పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, తెదేపా జెండాలని ఆవిష్కరించారు. పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో చింతమనేని ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎంఎల్ఎ చింతమనేని భారీ గజ మాల వేసి నివాళులర్పించారు. కొవ్వలిలో సీనియర్ నాయకులు వేలమాటి మోహన్ కృష్ణను సన్మానించారు. పెదపాడు మండలం కొత్తూరులో సీనియర్ నాయకులు కలిపిండి అప్పారావును సన్మానించారు.

**భీమడోలు :** మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు హాజరయ్యారు. భీమడోలు పంచాయతీ కార్యాలయం, గాంధీ బొమ్మ సెంటర్, సంతపేట, అంబరుపేట ఏరియాల్లో నిర్వహించిన ఆయన పాల్గొని టిడిపి జెండాలను ఆవిష్కరించారు.

## తెలుగు తమ్ముళ్ల వాదులాట



**టి.నరసాపురం :** మండలంలో తెలుగు తమ్ముళ్ల మధ్య మరోసారి గ్రూపు విబేధాలు భగ్గుమన్నాయి. మండల కేంద్రమైన టి.నరసాపురం అంబేద్కర్ సెంటర్‌లో టిడిపి మండల కార్యదర్శి నాయుడు రామకృష్ణారావు గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేశారు. పార్టీ ఆధర్యంలో ఎన్‌టిఆర్, చంద్ర బాబు నాయుడు, లోకేష్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, బొరగం శ్రీనివాస్ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ ఫొటో లేకపోవడంతో కొందరు కార్యకర్తలు మండలాధ్యక్షున్ని ప్రశ్నించారు. దీంతో రెండు గ్రూపుల మధ్య మాటా మాటా పెరిగి వివాదానికి దారితీసింది. కావాలనే ఎంపీ ఫొటో పెట్టలేదనే వాదనకు దిగడంతో తోపులాట చోటు చేసుకుంది. పొరపాటున ఎంపీ ఫొటో మిస్ అయ్యిందే తప్ప కావాలని చేయలేదని మండల కార్యదర్శి వివరణ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

## పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేసినవారిని శిక్షించాలి

**కొయ్యలగూడెం :** పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన నిందితులను శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ రైట్స్ ప్రొడక్షన్ ఫామ్ అధ్యక్షులు బొగ్గవరపు బాబూరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో బాబూరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ రైట్ ప్రొడక్షన్ ఫామ్ సభ్యులందరూ కలిసి శుక్రవారం రాత్రి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన నిందితులను శిక్షించాలన్నారు.

---

**మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏలూరు వారి కోర్టులో**

**ఇ.పి.నెం. 9/2024 ఇన్ ఓ.ఎస్.నెం. 375/2018**

బిట్వీన్ :

పెద్దిరెడ్డి సోమేశ్వరరావు ...డి.హెచ్.ఆర్

మరియు

1) జోగి అక్కులు @ పెద్ద అక్కులు
1) జోగి వెంకటేశ్వర్లమ్మ ...జె.డి.ఆర్స్

పై నెంబరు గల గ్రంధములో జె.డి.ఆర్స్., డి.హెచ్.ఆర్ గారికి చెల్లించవలసిన బాకీ వసూలు నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని శ్రీ కోర్టు వారు బహిరంగ వేలం నిమిత్తం సేల్ ప్రొక్లమేషన్ జారీ చేసియున్నారు. కావున సదరు ఆస్తిని ది. 15-04-2025వ తేదీన దావా ఆస్తి అమ్మకం అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి ఏలూరు వారి కోర్టులో బహిరంగ వేలం జరుపబడును. ఔత్సాహిక కొనుగోలుదారులు పై కోర్టువారి ఎదుట ఉదయం గం॥ 10-30 ని॥లకు వారి యొక్క ఐడెంటిటీతో వేలంలో పాల్గొని షెడ్యూల్ ఆస్తిని పొందగలరు.

**షెడ్యూల్: ఐటమ్ నెం.1**

పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుత ఏలూరు జిల్లా, భీమడోలు మండలం, భీమడోలు సబ్ రిజిస్ట్రార్ లో చేసిన పూళ్ళ గ్రామములో Extent of 202.2/9 చ.గజములలో గల స్థలం, ఆర్.సి.సి. బిల్డింగ్ డోర్ నెం. 10-137, సర్వేనెంబరు 463 హద్దులు:-

తూర్పు - కొండేటి హరిచంద్రరావు గారి భూమి
దక్షిణం - జోగి గంగరాజు స్థలము
పడమర - రాజవీధి
ఉత్తరం - జోగి పోతురాజు గారి ప్రహరీ గోడ

డి.హెచ్.ఆర్ విలువ రూ. 3,00,000/-
అమీనా విలువ రూ. 4,02,000/-

**షెడ్యూల్: ఐటమ్ నెం.2**

పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుత ఏలూరు జిల్లా, భీమడోలు మండలం, భీమడోలు సబ్ రిజిస్ట్రార్ లో చేసిన పూళ్ళ గ్రామములో A.C. 0.43 సెంట్లు భూమి ఆర్.ఎస్.నెం. 464 కు హద్దులు:-

తూర్పు - జోగి పోతురాజు గారి భూమి
దక్షిణం - గోపాల వెంకటేశ్వరరావు గారి భూమి
పడమర - గోపాల వెంకటేశ్వరరావు గారి భూమి
ఉత్తరం - పసుమర్తి నాగేశ్వరరావు గారి భూమి

డి.హెచ్.ఆర్ విలువ రూ. 10,00,000/-
అమీనా విలువ రూ. 8,60,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.వి. ప్రసాద్ బాబు
కె. ఆంజనేయులు
జి. సంజయ్ బాబు
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు
ది.29-3-2025 సెల్ నెం: 99854 24304

---

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**EP 9/2022 IN OS 379/2018**

బిట్వీన్ :
భాగవతుల గోపాలకృష్ణమూర్తి ...DHR.
అండ్ :
సూరిశెట్టి లావణ్య మరి ఒకరు ...JDRS

**ఆర్డర్ 21 రూల్ 64 నోటీసు**

టు,
1వ JDR:-
**సూరి శెట్టి లావణ్య** D/o అప్పలనాయుడు.
D.No 1-144/1, కృష్ణ గుడి దగ్గర కలపర్రు,
పెదపాడు మండలం, భీమవరం వెస్ట్,
గోదావరి జిల్లా.

పై నెంబర్ EPలో శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే.29-4-2025దికి వాయిదా** వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10:30 నిమిషములకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై వీకు గల ఆక్షేవణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబర్ EP తీర్మానించబడును.

**చందక వీర కృష్ణ,**
**D.సుబ్రహ్మణ్యం**
**అడ్వకేట్స్,** అనకాపల్లి.

---

**మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి ఏలూరు వారి కోర్టులో**

**I.A.No. 412/2024 in O.S.No. 83/2015**

బిట్వీన్:-
కూనలక్ష్మి మరియు వగైరాలు ...*పిటీషనర్లు/1.3 to 5 ప్రతివాదులు*

మరియు

కె. హరినాధబాబు మరియు వగైరాలు ...*రెస్పాండెంట్లు/వాది/02*

పై నెంబరు గ్రంధమును పిటీషనర్లు, రెస్పాండెంట్ల పై దావా షెడ్యూలు దాఖలా ఆస్తిపై **ది.7-04-2012వ తేదిన** జరిగిన Sale Agreement ను Rescission చేయవలసినదిగా పై కోర్టులో దాఖలు చేసియున్నారు. దానిపై 4 to 6 రెస్పాండెంట్లు అయిన

R4. కూన విజయకుమార్, S/o. (లేటు) రాము,
D.No. 672, పోణంగిరోడ్, YSR కాలనీ, 13 th రోడ్,
ఏలూరు, ఏలూరు జిల్లా, A.P.

R5. పొట్ట శ్రీదేవి, D/o. (లేటు) రాము,
D.No. 672, పోణంగిరోడ్, YSR కాలనీ, 13 th రోడ్,
ఏలూరు, ఏలూరు జిల్లా, A.P.

R6. గుడవల్లి హిమబిందు, D/o. (లేటు) రాము,
D.No. 672, పోణంగిరోడ్, YSR కాలనీ, 13 th రోడ్,
ఏలూరు, ఏలూరు జిల్లా, A.P.

అనువారలకు ఏ విధమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది.23-04-2025వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**శ్రీ పర్వతనేని పూర్ణచంద్రజోషి**
ఏలూరు న్యాయవాది
తేది:26-03-2025 ఏలూరు - 2
సెల్: 98481 73333

---

**మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**

**Debtor I.P No: 11/2025**

Petitioner's (పిటిషనర్లు) / Debtors ( రుణగ్రహీతలు ) :
1.M/s. Murahari Silkhs, a Proprietorship, Rep. by Murahari Lakshminarayana, GSTIN: 37BNCPM7796K1Z6,
2.Murahari Lakshminarayana,
3.Murahari Venkata Satya Naga Siva Prasad,
4.Murahari, Srinivasarao
Respondent's (ప్రతివాదులు) / Creditors (రుణదాతలు ):
1.Mukala Satyanarayana , Bhimavaram
2.Grandhi Satya Rani , Bhimavaram
3.Vijjuroti Parvathi , Bhimavaram
4.Aitam Narasimhamurthy , Bhimavaram
5.Mode Srinivasarao , Yanamadurru
6.Mukala Vara Lakshmi , Bhimavaram
7.Vasireddy Rama Chandra Prasad , Bhimavaram
8.Suragani Sunitha , Bhimavaram
9.Suragani Priya , Bhimavaram
10.Uddaraju Lakshmi , Bhimavaram
11.Uddaraju Prasanna Vara Lakshmi , Bhimavaram
12.Uddaraju Devi Priyanka , Bhimavaram
13.Bachala Adi Narayana , Bhimavaram
14.Gade Subbarao , Bhimavaram
15.Singamsetti Kiran Kumar , Bhimavaram
16.Srikakulapu.srinivasu, Gannavaram
17.Sikakulapu Krishnarao , Gannavaram
18.Satyavarapu Narendra Kumar, Kothapeta
19.Gadamsetti Kanaka lakshmi, Bhimavaram
20.Srinivasa curten furnishings, Bhimavaram
21.Vemula Narasimha rao, Bhimavaram
22.Sree Sai ram Rice merchants, Bhimavaram
23.Tanniru Madan Babu, Bhimavaram
24.Tanniru Venkatarao, Bhimavaram
25.Gadiraju Prashanthi, Bhimavaram
26.Gadiraju satyavathi , Bhimavaram
27.Aruva Ushanna & Bros, Gadwal & Kothakota Handloom jari sarees Merchants ,HYD
28.Andhra Cotton Kendra-(2023-2024) , Chirala
29.V.M.SILKS, Coimbatore
30.VIGNARAJA Textile Agencies , Surat
31.SAMALA CHALAPATHI HANDLOOMS ,Venkatagiri
32.VIJAYA LAKSHMI SILKS, Bangalore
33.CHINTAN TEXTILES, Bhiwandi
34.Sri Durga Palace, Vijayawada
35.SANGAM SHREE COLLECTIONS PVT LTD, Kolkata
36.GANPATI SAREES, Kolkata
37.VAISHNABI Creation, Kolkata
38.Raghani Trade link, Kolkata
39.V.C FASHION, Kolkata
40.VISHAL COLLECTION PVT LTD, Kolkata
41.RAJSHREE CREATIONS PVT LTD, Kolkata
42.ARPITA FASHIONS, Kolkata
43.RT FASHION PRIVATE LIMITED, Kolkata
44.RISHAB CREATIONS, Coimbatore
45.Kala Sangam Sarees (P) Ltd, Varanasi
46.NAZIA EXTENSION, Varanasi
47.SILKEN INDIA, Varanasi
48.NAZIM TRADING CO. PVT. LTD, Varanasi
49.SHAHNAZ COLLECTION, Varanasi
50.TABA KASHI PRIVATE LIMITED, Varanasi
51.AJMAL KAIFI, Varanasi
52.MANISH KUMAR MANOJ KUMAR SAREES PVT LTD, Varanasi
53.ROYAL Sarees, Varanasi
54.SRI MUKUND FASHION PVT LTD, Varanasi
55.INDIA SILK MART 22-23, Varanasi
56.NAZEER SONS, Varanasi
57.Sagun creation, Varanasi
58.ANIS IMPRESSIONS, Varanasi
59.ANCHAL, EXCLUSIVE BANARAS SAREES, Varanasi
60.V.RADHA KRISHNA MURTHY, Mumbai
61.PAYAL SAREES, bangalore
62.V.SENTHIL KUMAR & CO, Satyamangalam
63.Deepak Creations Pvt Ltd, Coimbatore
64.SRI SAI PRINTS,Kukatpally
65.SIDHI SILK CREATIONS, Darmavaram
66.K.K.TEX, Vijayawada
67.Bhimavarapu Suresh Kumar, Bhimavaram
68.Kiran Agencies Rep by Narayana, Prodhutur
69.The official receiver, Eluru

**Petitioner's (పిటిషనర్లు) / Debtors ( రుణగ్రహీతలు)**
**తరపున దాఖలు చేసిన పత్రిక ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా నా క్లయింట్‌లు వ్యాపారములో నష్టపోయిన కారణంగా ఎవ్వరికీ డబ్బులు చెల్లించలేని పరిస్థితుల కారణంగా పై నెంబర్ గల I.P దావాను భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో వేసినారు. దావాలో రెస్పాండెంట్స్ (క్రెడిటర్స్)/ప్రతివాదులకు శ్రీ గౌరవనీయులైన కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారం పత్రిక ప్రకటన ద్వారా సబ్ స్టిట్యూట్ సర్వీస్ నిమిత్తం కోర్ట్ వారు ఉత్తర్వులు జారీచేసినారు. మీరూ **ది: 10-04-2025వ తేదినా ఉదయము 10.30 గం॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై స్వయముగా కాని న్యాయవాది ద్వార గాని మీ యొక్కా ఆక్షేపణలను తెలియచేసి కోవలెను, లేని యెడల సదరు నంబరు I.P దావా న్యాయస్థానం వారు మీ పరోక్షణమున తీర్మణించెదరు అని తెలియజేయడమైనది

(By Order of the Hon'ble Court)

**VEMULA MURALI,**
M.A, M.A, B.C.A, L.L.B, L.L.M (Const)
Advocate, Bhimavaram-1,
Cell No: 7989068025

**M.LAVANYA,**
BCom, M.B.A, L.L.B, L.L.M (Labour)
Advocate, Bhimavaram-1,
Cell No: 8143994499

Bhimavaram,
Date: 29-03-2025

---

## గ్రామపంచాయతి కార్యాలయం, కొండూరు

### టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.01/2025 తేది.11-03-2025

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, కొండూరు గ్రామ పంచాయితీ యందు 2025-26 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకు గాను సీల్డు టెండర్లు ది. 17-03-2025 తేది ఉదయం 11.00 గంటలకు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం॥ 12-30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పని వేళల యందు కోరి పొందవచ్చును.

| వ.నెం. | పని వివరము | పని కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | స్వీపర్ | 01-04-2025 నుండి 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలం | రూ. 1000/- లేక సాల్వేన్సి |
| 2 | పిట్టర్ | ॥ | ॥ |
| 3 | ఎలక్ట్రీషియన్ | ॥ | ॥ |

కార్యదర్శి వారి నోట్: గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయితీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- **బొర్రా వెంకట లక్ష్మి**
సర్పంచ్, కొండూరు గ్రామపంచాయితీ
కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **పి. పాండురంగారావు**
గ్రామపంచాయితీ కార్యదర్శి, కొండూరు
కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.